# హన్వాడ లో అక్రమ కలప రవాణా




జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఏప్రిల్ 15 :- మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో అక్రమంగా కలప తరలింపు పై పలుమార్లు అటవీ అధికారులకు తెలియజేసిన విని విననట్టుగా వ్యవహరించడం కొంత అనుమానాలకు దారితీస్తుంది మండల పరిధిలో గ్రామాలు దూరంగా ఉండడంతో అక్రమార్కులు కలపను కొట్టి రాత్రి సమయంలో సరఫరా చేస్తున్నారు అయితే ఇట్టి కలప ఇటుక బట్టీల తయారీకి లేదా వివిధ రకాలైన ఫర్నిచర్లకు వాడుతున్నారు ఇది ఒక రకంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నట్లు అనిపిస్తున్న ఎవరు కూడా దీనిపై స్పందన లేకపోవడం చాలా బాధాకరమని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హన్వాడలో ప్రత్యక్షమైన హరీష్ రావు



జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) ఏప్రిల్ 15 :- మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలంలో ప్రత్యక్షమైన తెలంగాణ మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కార్యకర్తలు ఎంతో వేచి చూసిన సమయం కేటాయించని హరీష్ రావు అయితే హన్వాడ ప్రజలు హరీష్ కు ఇష్టం లేదని కొన్ని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి కావున మండల కార్యకర్తలు అభిమానులు ఎంతో కష్టపడి పనిచేసి ప్రస్తుతం ఈ పరిస్థితిలో ఉన్నాము అంటే కొంతవరకు బడా నాయకులే కారణమని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భావోద్వేగానికి గురైనారు.

# మహ్మదాపూర్ వాసికి ఉగాది జాతీయ పురస్కారం



తౌటు దిలీప్ హుస్నాబాద్ జనవాహిణి రిపోర్టర్ :- శ్రీ త్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు కళావేదిక చిక్కడపల్లి హైదరాబాదులో తెలుగు వెలుగు ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో సామాజిక సేవలో ఉగాది జాతీయ పురస్కారం హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కి చెందిన సంఘ శ్రీధర్ అందుకోవడం జరిగింది జస్టిస్ బెజరం చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి మానేపల్లి సుబ్రహ్మణ్యం పూర్వ ఐఏఎస్ ఆఫీసర్ జాతీయ సచివాలయం న్యూఢిల్లీ డాక్టర్ టీ గౌరీ శంకర్ పూర్వ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘం తెలంగాణ డాక్టర్ దైవజ్ఞ శర్మ గారు సరస్వతి మాత ఉపాసకులు హైదరాబాద్ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య గారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత వీరి చేతుల మీదుగా ఉగాది జాతీయ పురస్కారం అందుకోవడం జరిగినది. సంఘ శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మునుముందు ఇంకా సామాజిక సేవలో ముందుంటానని అన్నారు తెలుగు వెలుగు స్వచ్ఛంద సంస్థకు సంగ శ్రీధర్ ధన్యవాదాలు తెలిపడం జరిగింది.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం



- ఒక్కొక్క కార్యకర్త జవానుల పని చేయండి
- కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే మళ్లీ మూడు నామాలు పెట్టడం ఖాయం
- లౌకికవాదం ప్రజాస్వామ్యవాదం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఏప్రిల్ 18 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మండల బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ .రామ్మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మండల స్థాయి కార్యకర్తలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీపీలు పాల్గొనడం జరిగింది ఇట్టి సమావేశాన్ని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా ఉన్న గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు కావున నేను టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రాహుల్ గాంధీ సమక్షంలో పార్లమెంటకు పోయి ప్రతి ఒక్క కార్యకర్త గొంతునై మీ సమస్యలను వివరిస్తాననిఓటు వేసే అమ్మలని అక్కల గురించి గొంతెత్తి మాట్లాడతాను కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడులపని చేయాలని దేశాన్ని కాపాడే బాధ్యత కూడా మనపై ఉందని ఇప్పుడు ఎన్నికల సందర్భంగా ఎవరూ వచ్చి ఏదో చేస్తామంటే నమ్మకూడదు చేసేవాడికి పట్టం కట్టాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఏ సమయంలోనైనా నాకు ఒక ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే మీకు ఎటువంటి కష్టం ఉన్న తక్షణమే మీ ముందు ఉంటానని ఒకవేళ సమయానికి నేను లేకున్నా నేను ఎక్కడ ఉన్నా మీ పని మాత్రం చేసే బాధ్యత నాది అని కార్యకర్తలకు హామీ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ హాయంలోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తామని ఇప్పటికే కొన్ని పథకాలు అమలు అయ్యాయని ఎన్నికల కోడ్ సందర్భంగా అది ముందుకు రాలేకపోతున్నాయని ఎంపీ ఎన్నికలు కాగానే అందరికీ అన్ని విధాల పథకాలు అందుతాయని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా ఇస్తామని పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి గారు కూడా చెప్పడం జరిగింది ఎవ్వరు ఎక్కడ కూడా నిరాశ చెందవద్దని ప్రతి ఒక్కరికి విద్యాపరంగా మంచినీటి సౌకర్యం రోడ్లు ఇంకా ఎన్నో పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అన్న మాట నిలబెట్టుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడడం జరిగింది.

# మే 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి - ఆది శ్రీనివాస్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే



(జనవహిణి బ్యూరో భానుబాబు) :- హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికుల్లా పని చేయాలి.ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు తీసుకెళ్లాలి.కష్టపడండి మెజారిటీ సాధించండి.సర్పంచ్ ,ఎంపిటిసి ,జడ్పీటిసి లు గా మీరే గెలిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది.ప్రతి గ్రామాల్లో అత్యధిక ఓట్లు తీసుకురావాలని విజ్ఞప్తి.బిఆరెస్ పని అయిపోయింది.. తెలంగాణ అనే పదం తొలగించుకున్నప్పుడే పేగుబంధం తొలగిపోయింది.అందుకే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.అది బిఆరెస్ కాదు..అది బజారులో ఉంది..బెజరు పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చారు.ఉమ్మడి రాష్ట్రంలో 70 వేల కోట్ల అప్పు ఉంటే దానిని 7 లక్షల కోట్ల అప్పు చేశారు.కాళేశ్వరం కూలింది.బిఆరెస్ పని అయిపోయింది..బీజేపీ నీ ఎదురించాలి.ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారుతుంది.ఇక్కడ కేసీఆర్ ప్రభుత్వం మరినట్టే అక్కడ మోడీ ప్రభుత్వం మారుతుంది.రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు..మణిపూర్ నుండి ముంబై వరకు జోడియాత్ర ద్వారా 10 వేల కిలోమీటర్లు చేశారు.ప్రేమను పంచుతూ రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.హుజూరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ తీసుకురావాలి.బీజేపీ వైఫల్యాల ,బండి సంజయ్ వైఫల్యాల ప్రజల్లోకి తీసుకెళ్లాలి.బండి సంజయ్ ఈ నియోజకవర్గానికి ఏం చేశావో ప్రజలకి చెప్పాలి.ఏం చేశావ్ అంటే బాత్రూమ్ లు కట్టామని చెబుతారు.పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉన్నప్పుడు నవోదయ విద్యాలయాలు ,హాస్పిటల్ లు ,తిరుపతికి రైలు ఇలా ఎన్నో చేశారు.మీరేం చేశారో చెప్పాలి.ప్రసాద్ అని స్కీమ్ ద్వారా కొండగట్టు అంజన్న కి నిధులు తీసుకొచ్చవా బండి సంజయ్.నియోజకవర్గానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యావు.కిషన్ రెడ్డి చేతిలో



పర్యాటక రంగం ఉన్న..కరీంనగర్ కి పర్యాటక రంగం లో ఏం చేశారు.నల్ల ధనాన్ని వెలికితీస్తా అని చెప్పి.. ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తా అని చెప్పావు..ఒక్క రూపాయి అయిన వేసావా ..?అగ్ని వీర్ ద్వారా 24 ఏళ్లకే రిటైర్మెంట్ పొందలా.80 రూపాయలు ఉన్న మంచి నూనె 120 రూపాయలు దాటింది.క్రూడాయిల్ అప్పుడు 110 డాలర్లు ఉన్న పెట్రోల్ 60 మాత్రమే ఉండేది.. ఇప్పుడు 70 డాలర్లు ఉన్న 110 దాటింది.మోడీ ప్రభుత్వం 100 లక్షల కోట్లు అప్పు చేసింది.20 సంవత్సరాల తరువాత అత్యధిక మెజారిటీ ఇచ్చిన గడ్డగా హుజూరాబాద్ నిలవాలి.

# కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



(జనవహిణి బ్యూరో భానుబాబు) :- కరీంనగర్ వాకర్స్ తో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మేల్యేలు పట్టణంలోని పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చిన వాకార్స్.మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ వాకర్స్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నాం.నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 2009-2014 మధ్య వాకర్స్ కి వేసిన ట్రాక్, తదుపరి ఓపెన్ జిమ్ తప్ప తరువాత జరిగింది ఎం లేదు.వారు వాళ్ళ సమస్యలు మా దృష్టికి తీసుకొచ్చారు.ఉమెన్ టాయిలెట్స్ లేవు మళ్లి ట్రాక్ వేయాల్సి ఉంది.దాంతో పాటు ఓపెన్ జిమ్ ని ఇంకా చేయాల్సి ఉంది.వార్మప్ కు కూడా ఒక ప్లాట్ ఫారం కావాలని అడిగారు.వారివి న్యాయమైన డిమాండ్స్.ఉదయం పూట ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వాకింగ్ చేస్తున్నారు.దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బంధుల్లో ఉంది.అంబేద్కర్ జయంతి జరుపుకున్నాం. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నియంతృత్వానికి వ్యతిరేకంగా అందరూ ఆలోచన చేయాలి.వాకర్స్ కి కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్న.వారంతో సానుకూలమైన ఆలోచనతో వస్తారని ఆకాంక్షిస్తున్న.రాహుల్ గాంధీ నఫరత్ చోడో. మొహబ్బత్ జోడో అని ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి అనేక రకాలుగా వ్యవహారిస్తున్నారు.ప్రజాస్వామ్యాన్ని



కాపాడుకుంటేనే మనకు మాట్లాడే హక్కు ఉంటుంది.దేశంలో ఉపాధి అవకాశాలు నిరుద్యోగ సమస్య పెరుగుతున్న సందర్భంలో వాటన్నిటిని అధిగమించడానికి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉండాలి.నేను ఎన్ స్ యు ఐ అధ్యక్షుడిగా ఉన్నప్పటినుండి ఎస్ ర్ ర్ కాలేజీ మంచి చెడులు చూసుకుంటున్న.ఇక్కడున్నవారికి వారు అడిగిన సౌకర్యాలు కల్పిస్తాం.దేశాన్ని కాపాడడానికి మీరు ఆలోచన చేయాలి.దేహంతో పాటు దేశాన్ని కాపాడాలి.



# బీజేపీ మాటల గారడీతో... ప్రజలను మాయ చేస్తోంది - కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్

(జనవహిణి బ్యూరో భానుబాబు) :- స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెస్తామంటిరి ఏమైంది.బీజేపీ ప్రచార అస్త్రాలతో ప్రజలను మభ్యపెడుతుంది.పదేళ్ళలో బీజేపీ చేసిందేమీ లేదు.గంభీరావు పేటలో మీడియా సమావేశం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు పెద్ద మార్పునకు నాంది పలుకబోతున్నారు.బీజేపీ 2014 లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించింది.నల్లధనం ప్రజలకు ఒక్కొక్కరికి ₹15లక్షలు ఇస్తామంటిరి ఏమైంది.తెలంగాణ లో నలుగురు ఎంపీలున్న ఒక్క మెడికల్ కాలేజీ..ఒక్క నవోదయ పాఠశాల తేలేదు.బండి సంజయ్ ఒక్క గుడి..ఒక్క బడి తేలేదు.కరీంనగర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం తెచ్చిన...రైల్వే లైన్ తెచ్చిన కాంగ్రెస్ అబద్దాల పునాదులపై ఏర్పడింది.ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఆరగ్యారెంటీ కూడా అమలు చేయలేదు.రెండు లక్షల రైతు రుణమాఫీ ఏమైంది.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీ లకు ప్రజలు గుణపాఠం చెబుతారు.ప్రజలు కరీంనగర్ ఎంపీగా నన్ను గెలిపిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతా కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చెయిస్తా. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో పెద్ద మార్పుకు ప్రజలు నాంది పలుకబోతున్నారని,గత పదేళ్లుగా దేశంలో బీజేపీ పరిపాలన చేస్తోందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్అన్నారు.గంభీరావు పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడినారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో బీజేపీ చాలా వాగ్దానాలు చేసిందని వాటిలో ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు.కేవలం బీజేపీ మాటల గారడీ మాత్రమే చేస్తోందని,ప్రచార అస్త్రాలు చేతిలో పట్టుకుని మాయ చేస్తున్నారని విమర్శించారు.2014 ఎన్నికల సమయంలో దేశంలో అవినీతి సొమ్మును స్విస్ బ్యాంకు నుంచి తెస్తా అన్నారుని, ఒక్కొక్కరికి 15 లక్షలు ఇస్తామన్నారు పదేళు అయినా ఎందుకు ఇవ్వడం లేదన్నారు.ఢిల్లీలో మీడియా ప్రతినిధులు అడిగితే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఎన్నికల వాగ్దానాలు నమ్ముతారా అని అనడం ఎంటన్నారు.రైతులు పండించిన పంటకు స్వామినాథన్ సిపారసు ప్రకారం పంట దిగుబడులకు డబుల్ రేట్ ఇవ్వాల్సి ఉంటుందని ప్రకటించారు.. ఇప్పుడు ఆ హామీని మోడీ ప్రభుత్వం అమలు చేయడం. లేదన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు స్వామినాథన్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం ఇవ్వడం లేదన్నారు.ప్రధాని మోడీ ఈ దేశంలో అంతకు ముందు ఉన్న ప్రభుత్వాల పునాదులపైనే కొనసాగుతున్నారని...ఇందులో కొత్త ధనం లేదు...దేశ ప్రజలను భ్రమలో పెడుతున్నారు..గారడీ చేస్తున్నారన్నారు.గోదావరి..కృష్ణ నదులపై కట్టిన ప్రాజెక్టు లకు జాతీయ హెూదా ఇవ్వడం లేదని,కర్ణాటక, బుందేల్ ఖండ్ లలో ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.తెలంగాణ లో నలుగురు ఎంపీలు ఉన్నా కూడా కృష్ణ, గోదావరి నదులపై నిర్మాణం చేసిన ప్రాజెక్టులకు జాతీయ హెూదా గురించి ఒక్క మాట మాట్లాడలేదని.. కనీసం దరఖాస్తు కూడా పెట్టలేదన్నారు.తెలంగాణ లోని కొత్త జిల్లాలలో నవోదయ పాఠశాలలు ఏర్పాటు కోసం బీజేపీ ఎంపీలు మాట్లాడలేదన్నారు.కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయల పని చేయడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో 150 మెడికల్ కళాశాలలు ఇస్తే తెలంగాణ కు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని,తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు.అసలు బీజేపీ వాళ్ళు ఏం చేశారని ప్రజలుఓట్లు వేయాలని,ప్రసాదం స్కీములో కొండగట్టు, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం ఆలయాలకు నిధులు ఇవ్వాలంటే ఇవ్వలేదులన్నారు.కరీంనగర్ లో 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం నేనే తీసుకు వచ్చానని పేర్కొన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ గుడి..బడి తేలేదని కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఇస్తున్న నిధులు బండి సంజయ్ ఇచ్చినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసం చేసిందని,రైతు భరోసా₹15000, కళ్యాణాలక్ష్మి లక్షతో పాటు తులం బంగారం, పెన్షన్₹4000, మహాలక్ష్మి2500 ఇస్తామని మోసం చేశారన్నారు.రైతులకు క్వింటాలుకు ₹500ల భోనస్, 500లకు సిలిండర్, 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలతో ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.అబద్దాల పునాదిపైన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఆగస్టులో చేస్తామని మభ్యపెట్టడం ఎంటన్నారు.ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, వెంకట్ యాదవ్, లతారెడ్డి, దయాకర్ రావు, లక్ష్మణ్, నాగరాజు, రాజు, శ్రీకాంత్ రెడ్డి, మహబూబ్ అలీ, స్వామి, వాహిద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.